



పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పనుల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పనిసరి అని కమిషనర్ వై.ఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను హెచ్చరించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శనివారం స్థానిక 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు, అరుంధతి పాలెం, థమ్స్ అప్ గోడామ్స్ తదితర ప్రాంతాలలో అధి కారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో లేదని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవ హరించిన సంబంధిత వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు చార్జ్ మెమోలు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎఈ రమణారెడ్డి, పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



పిపిపి పద్ధతిలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు

◆ 1.65 కోట్ల కుటుంబాలకు రూ. 25 లక్షల ఆరోగ్య బీమా
◆ కిడ్నీ బాధితులను ఆదుకుంటాం..
◆ మంత్రి సత్యకుమార్ యాదవ్



పొదలకూరులో డయాలసిస్ సెంటర్ ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

పిపిపి పద్ధతిలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు నిర్మిస్తామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. శనివారం పొదలకూరులో ఐదు పడకల డయాలసిస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి 65 లక్షల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా 25 లక్షల ఆరోగ్య భీమా అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కొద్ది రోజులలో ఇది అమలులోకి వస్తుందని ,ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్య బీమా పథకం అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. దీనిద్వారా 1 కోటి 43 లక్షల పేద, 22 లక్షల మధ్యతరగతి కుటుంబాలు లబ్ధిపొందుతాయన్నారు.ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద గత ప్రభుత్వంలో 5 ఏళ్ల కాలంలో కేవలం 7 మాత్రమే ప్రారంభించిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 3 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని డయాలసిస్ రోగులు పెరుగుతున్న వైనంపై శాస్త్రీయంగా పరిశోధించామన్నారు. కేవలం గత ప్రభుత్వంలో నాసిరకమైన మద్యం తాగటం వల్లనే కిడ్నీ , లివర్ కేసులు, నరాలకు సంబంధించిన కేసులు రెట్టింపైనట్లుగా గమనించామన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాట మాడిందన్నారు. గత పది నెలల్లో 4 లక్షల 95 వేల డయాలసిస్ చేసే సెషన్లు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఆరు లక్షల వరకు సెషన్లు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్టెమి కార్యక్రమం ద్వారా గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్ లో అందించేందుకు రూ 45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 2800 మందికి ఇంజక్షన్లు అందించామని వారిలో కేవలం 12 మంది మాత్రమే చనిపోయారన్నారు. నాలుగు కోట్ల పది లక్షల మందికి ఉచితంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 3 కోట్ల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. వివిధ రకాల కేన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను పేద ప్రజల ప్రాణం పోకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఐదు పడకల తో పాటు తమ సొంత నిధులతో మరో మూడు పడకలను ఏర్పాటు చేస్తున్న గొప్ప కార్యసాధకులు సోమిరెడ్డి కొనియాడారు. ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ప్రభుత్వ వైద్య శాలకు వెళ్ళ వచ్చునే ధైర్యం వచ్చిందన్నారు. సదరన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఎముకలు కీళ్ల సంబంధించిన డాక్టర్ను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పొదలకూరు ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచాలని మంత్రికి విన్నవించారు. ప్రజా జీవితంలో గౌరవంగా బ్రతకాలని జిల్లా చరిత్రలో ద్వేషపూరిత రాజకీయాలకు తావు లేదన్నారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖ మంత్రి ప్రజలకు సేవ చేయాలనే తపన గల వ్యక్తి అని కొనియాడారు. ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ మునుస్వామి, స్తానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అల్లీపురం పిహెచ్‌సికి సదుపాయాలు

రూ.30 లక్షల ఎంపి నిధులు

అల్లీపురం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి సత్యకుమార్ తెలిపారు. శనివారం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి ఆయన పిహెచ్‌సిని సందర్శించారు. ఇక్కడ మౌలిక సదుపాయాల కోసం రూ రూ.1.35 కోట్లతో అభివద్ధి పనులు చేయాలని మంత్రికి కోరారు. ప్రహరీ, అదనపు భవనాలు, మీటింగ్ హాలు, వాచ్ మెన్ గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. దీనికి స్పందించిన ఎంపి బీద మస్తాన్‌రావు నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించేందుకు అంగీకరించారు. మిగిలిన నిధుల కేటాయింపును తాను చూస్తానని మంత్రి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను రూపొందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కషి చేస్తున్నామన్నారు. సెకండరీ హెల్త్ విభాగంలో ఇన్ సర్వీస్ కోటా నుంచి వచ్చే వారు 300 మంది ఉండగా, కొత్తగా 300 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. స్పెషలిస్టుల కొరత లేకుండా అవరమైన అన్ని చర్యలు తీసుకుం టున్నాం.. టీచింగ్ ఆస్పత్రుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్ మెం టుపైనా ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపి బీద మస్తాన్‌రావు, టిడిపి నాయకులు, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, , కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఏపీ ఆక్వా అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, ఆర్టీసీ నెల్లూరు రీజినల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత తదితరులు ఉన్నారు.



అల్లీపురంలోని పిహెచ్‌సిని పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్ , సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సబ్సిడీపై విత్తనాలు అందజేయాలి

ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా లో 3 లక్షలా, 90 వేల ఎకరాలకు రెండో కారుకు నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం నగరంలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు అధ్యక్షత వహించారు.రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ మొదటి కారులో వాతావరణ పరిస్థితులు అనుకూలించక దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పరిస్థితిని అర్థం చేసుకొని రైతులు ఆదుకొనే విధంగా వారు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించలేకపోయిందన్నారు. జిల్లా లో 15 లక్షల పుట్లు ధాన్యాన్ని పండించగా ప్రభుత్వం ఒక లక్ష పుట్లు కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయలేదన్నారు. ఈ కారణంగా రైతులు పుట్టికి 3 వేల రూపాయలు పైగా తగ్గించి అమ్ము కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నష్ట పోయినరైతులకు రెండో కారులో అయినా సాయం చేయాలని డిమాండ్ చేశారు.పంట కాలువల్లో పూడికలు తీయించాలన్నారు.ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఏం వెంగయ్య, సహాయ కార్యదర్శులు పి జనార్ధన్, వెంకట కష్ణయ్య ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ గండవరపు శ్రీనివాసులు జి. రమేష్ కోశాదికారి ఎం. వెంకయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాలలో తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కోడూరు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఇందుకూరుపేట సిడిపిఓ ఎం రాజ్యలక్ష్మి శనివారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కోడూరు అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కార్య కర్తలకు పలు సూచనలు చేశారు. సిడిపిఓ రాజ్యలక్ష్మి మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ ఇందుకూరుపేట ప్రాజెక్టు పరిధిలో వెంకటాచలం, ముత్తుకూరు మండలాల కింద 246 అంగ న్వాడీ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు కేంద్రాల నిర్వహణ తనిఖీలో భా గంగా పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు.ఈ తనిఖీలలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





డిఎస్‌పికి వినతిపత్రం అందజేస్తున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు

పేదల కోసం ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొస్తే.. కొందరు అక్రమార్కులు ఈ పాలసీని అడ్డంపెట్టుకుని దోచుకుంటున్నారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మండిపడ్డారు. దీన్ దయాళ్ నగర్ ఇసుక రీచ్ నుంచి అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆవ్యవహారం వెనుక ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు శనివారం రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో వైసిపి ఎమ్మెల్యేలు ఇసుకను పందికొక్కుల్లా దోచుకున్నారన్నారు. వారు చేసిన అవినీతి అక్రమాల వల్లే వారికి ప్రజలు 11 సీట్లు ఇచ్చారని విమర్శించారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితం చేస్తే.. దాన్ని కొందరు తోడేళ్లు రాత్రి సమయాల్లో దోచుకుంటున్నారని మండిపడ్డారు.మంత్రి నారాయణ పేరు చెప్పుకుని అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.



ఎఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక సంతపేట ప్రాంతంలోని సిపిఐ కార్యాలయంలో 66వ ఎఐవైఎఫ్ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ షానవాజ్ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న ,సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడారు. 1959 మే 3న ఆవిర్భవించి యువత హక్కుల కోసం నిరుద్యోగ సమస్యలు తీర్చడానికి సమ సమాజ స్థాపనకై నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కషి చేస్తుందన్నారు. తిరుపతిలో నిర్వహించనున్న ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలకు యువతీ యువకులు నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఎఐవైఎఫ్ నగర అధ్యక్ష షేక్ గౌస్ బాషా సర్దార్ బాదుల్లా మన్సూర్ కాన్సర్ మునీర్ రఫీ ముజీర్ వెంకటేష్ బాబి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ విజయవాడకు చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాసులు శనివారం మతి చెందినట్లు గుడ్లూరు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు. గుడ్లూరు మండలం తెట్టు దగ్గర జాతి రహదారిపై ఉన్న ఓవర్ బ్రిడ్జి పై ముందు పోతున్న ట్రాలీ లారీని వెనక వై పు నుంచి వస్తున్న ఆటో ఢీకొనడంతో శుక్రవారం రాత్రి ప్రమాదం జరిగింది. గాయపడిన క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ ద్వారా కావలి ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మతి చెందినట్లు ఎస్క్మి తెలిపాడు ఈ ప్రమాదానికి కారణమైన ట్రాలీ లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

17న మాలకొండ స్వామి జయంతి ఉత్సవం

జయప్రదం చేయండి : ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి జయంతోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మాలకొండలోని శ్రీ మాలాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఆయన టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎంఎల్‌ఎ ఇంటూరికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ నెల 17వ తేదీ జరగనున్న మాలకొండ స్వామి జయంతోత్సవ పోస్టర్‌ను దేవస్థానం ఇఒ కె.వి. సాగర్ బాబుతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరిం చారు. ఈ నెల 17న మాలకొండ స్వామి జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. జయంతోత్సవం రోజున ప్రతి ఏటా మాదిరిగానే మాలకొండ స్వామి భక్తుడు ముళ్ళపాటి మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి జయంతోత్సవ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చే భక్తులకు అన్నదానం చేస్తున్నారన్నారు. వేసవికాలం దష్ట్యా భక్తులు జయంతోత్సవం రోజున ఎలాంటి ఇబ్బందులు పడకుండా మజ్జిగ, ఇతర అన్ని ఏర్పాట్లు చేయాలని దేవస్థానం సిబ్బందికి ఎంఎల్‌ఎ సూచించారు. తొలుత ఎంఎల్‌ఎ ఇంటూరి అన్నదానం భవనం వద్దకు వెళ్లి భక్తులకు వడ్డించే భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం నాణ్యతలో ఎలా రాజీ పడకుండా నాణ్యమైన భోజనాన్ని భక్తులకు వడ్డించాలని ఎమ్మెల్యే ఇంటూరి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాలకొండ ఈఓ కె వి సాగర్ బాబు తో పాటు దేవస్థానం సీనియర్ సహాయకులు వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, టిడిపి నాయకులు మన్నం కష్ణ, తలతోటి మస్తాన్, వి రవిచంద్ర, దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొనారు.



మాలకొండలోని అన్నదానం భవనం వద్ద భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు




అన్నదానం భవనం వద్ద భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

పూడిక తీత పనులు చేపట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో మేజర్ మైనర్ డ్రైన్ కాలువలలో పూడికతీత పనులను సిల్క్ ఎత్తివేత చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం, పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి. నారాయణ సూచనల మేరకు డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు,పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, అవసరమైన డ్రైను కాలువల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టి కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఇ. రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, ఈ. ఈ లు రహంతు జానీ, శ్రీనివాసులు ఉన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్, తదితరులు

డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ బిల్లుల చెల్లింపుల్లో వినియోగదారులు ఇబ్బందుల పడకుండావిద్యుత్ బిల్లుల చెల్లింపులను సరళతరం చేయాలనే ఉద్దేశంతో క్యూఆర్ కోడ్ జిల్లా అంతట అందుబాటులోకి తెచ్చామని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ రెవెన్యూ ఇంటర్నల్ ఆడిట్ శ్రీ కోట రాజశేఖర్ ధర్మజ్ఞాని పేర్కొన్నారు.శనివారం ఆయన విద్యుత్తు భవన్‌లో ఎస్ఈ విజయన్‌తో కలిసి జిల్లా అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడుతూ మీటర్ రీడింగ్ తీసి వినియోగదారులకు అందజేసే బిల్లులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ను ఫోన్ పే, గూగుల్ పే ద్వారా స్కాన్ చేసి నగదును చెల్లించే అవకాశం కల్పించాలన్నారు. బకాయిలు లేని వారికే ఈ తరహా బిల్లు ప్రస్తుతానికి జారీ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ 9552 300009 నెంబర్ను ఉపయోగించుకొని విద్యుత్ సేవలు పొందవచ్చున్నారు. 50 రాయితీ క్రమబద్ధీకరణకు జూన్ 30 వరకుసమయం ఉందని, రాయితీ ధరపై లోడ్ ను వినియోగదారులు క్రమబద్ధీకరించుకోవచ్చున్నారు. జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ , జిల్లా, పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్ , ఈవి ఛార్జింగ్ స్టేషన్స్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాల చంద్ర,సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ పరందామయ్య పాల్గొన్నారు.





సమీక్షిస్తున్న కమిషనర్ నందన్

నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ వై.ఓ నందన్ ఇంజి నీరింగ్ అధికారులను ఆదేశించారు.నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం సమీక్ష నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో తాగునీటి చేతి బోర్ల పనితీరును పరిశీలించి, అవసరమైన వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. చేతి బోర్ల మరమ్మతులకు అవసరమైన స్పేర్ పార్ట్స్, అదనపు సిబ్బందిని నియమించుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్‌రావు, అధికారులు శేషగిరిరావు, రహంతు జానీ, శ్రీనివాసులు, రఘురామ్ ఉన్నారు.



ప్రభుత్వ పాఠశాల..

ప్రభుత్వ పాఠశాలల ఆస్తులను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలలోని తరగతి గదుల కిటికీటీలు, తలుపులు, విద్యుత్ తీగలను దొంగలు అపహరించినా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆశ్చర్యం కలిగిస్తోంది. తరగతి గదులకు కిటికీలు తలుపులు బెంచీలు లేకుండా ఎలా చదువుకుంటారని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఒక వైపు కూటమి ప్రభుత్వం విద్యలో వినూత్నమైన మార్పులను తీసుకొస్తామని ఊదరగొడుతోంది. మరో వైపు ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతుంటే పట్టించుకోకపోవడంపై విమర్శలకు తావిస్తోంది.పాఠశాలల ప్రాంగణాల చుట్టూ ప్రహరీ గోడలను నిర్మించినప్పటికీ ప్రహరీ గోడ ఎత్తు తక్కువ ఉండడం వల్ల దుండగులు రాత్రి సమయాల్లో గడ్డపారలు తెచ్చి గోడలను ధ్వంసం చేసి లోపలికి వెళ్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో బ్రాందీ సీసాలు ఉంటున్నాయి. ప్రభుత్వ అపహరణకు గురికావడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరగడం విస్మయానికి గురిచేస్తోంది. సరస్వతీ నిలయాల్లో ఇటువంటివి జరగడం శోచనీయమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ పాఠశాలల ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, రాత్రిల్లో జరిగే అసాంఘిక కార్యక్రలాపాలకు చెక్ పెట్టాలని కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం..

మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

ప్రజాశక్తి-వింజమూరు
ప్రజలకు మెరుగైన వైద్యమందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్యకుమార్ తెలిపారు. .శనివారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకల డయాలసిస్ సెంటర్ ను మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గం తన సొంత నియోజకవర్గం లాంటిదన్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహచర్యంలో ఉదయగిరితో ప్రత్యేక అనుబంధం నెలకొందన్నారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో కేవలం 21 ఏర్పాటు చేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పది నెలల్లో


డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

రాష్ట్రవ్యాప్తంగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మూడు డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో డయాలసిస్ రోగులు పెరుగుతున్న వైనంపై శాస్త్రీయంగా పరిశోధించామని, కేవలం గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యం తాగటం వల్లనే కిడ్నీ కేసులు విపరీతంగా పెరిగినట్లుగా గమనించామన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాటమాడటంతో కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 4200 కోట్ల రూపాయల నిధులను వ్యయం చేస్తున్నా మన్నారు. అదేవిధంగా స్టెమి కార్యక్రమం ద్వారా దాదాపు 2800 మంది ప్రాణాలు కాపాడామన్నారు. గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్ లో అందించేందుకు రూ.45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తు న్నామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో పిపిపి పద్ధతిలో 100 నుండి 200 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు అనుమతిస్తున్నా మన్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శాఖలో ఎన్నో విధాల మార్పులు తెచ్చార న్నారు. ముఖ్యంగా కార్డియాక్ అరెస్టు అయిన వారి విషయంలో రూ.45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ప్రభుత్వ వైద్యశాలల్లో అందు బాటులో ఉంచి ఉచితంగా అందజేయడం గొప్ప విషయ మన్నారు.నియోజక వర్గంలోని 83 విలేజ్ క్లినిక్లలో పనిచేసే సిబ్బంది అలసత్వం వీడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి , కంభం విజయరామిరెడ్డి , వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ చెంచల బాబు యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ మునుస్వామి, పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ముస్లిములకు నష్టం కలిగించే వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పట్టణంలో శనివారం అఖిల పక్షం, ముస్లిం జేసి నాయకులు నినదించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులకు విరుద్ధంగా ఉన్న వక్ఫ్ సవరణ చట్టాన్ని బేషరతుగా కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలంటూ పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి పలు పార్టీల నాయకులు, ఇతర సంఘాలు మద్దతు తెలిపాయి. స్థానిక చావిడి సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా బిఎస్ఆర్ సెంటర్, సోమశిల రోడ్డు సెంటర్ల మీదుగా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ కార్యాల యంలో వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ ముస్లిములకు న్యాయం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నమ్మకద్రోహం చేశాయన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతివ్వడం ద్వారా ముస్లిముల మనోభావాలను దెబ్బతీశారన్నారు. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, మైనార్టీల హక్కులకు ముప్పుగా ఏర్పడే ఈ బిల్లుకు ప్రతిపాదిత సవరణ ఆలోచనలు మానుకోవా లన్నారు. మత స్వేచ్ఛను తిరస్కరించే, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించే, వక్ఫ్ లక్ష్యాలకు విరుద్ధమైన అనేక వివక్షత గల నిబంధనలు ఉన్నాయని ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు ఆందోళన చేపడతామని, వెంటనే సవరణ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి [illegible], పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, ఆవాజ్ కమిటీ కార్యదర్శి ఎజ్ధానీ, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, జెఏసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు: .లక్షలు ఖర్చు పెట్టి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆయన డీసీపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహణాధికారి రాజశేఖర్, పొగాకు రైతులతో ఆయన గిట్టుబాటు ధరలు, సమస్యలపై చర్చించారు. పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించి వేలం కేంద్రం నిర్వహణాధికారికి వినతిపత్రం అందజేశారు. రైతులకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రం పరిధిలో జిల్లాలోని 16 మండలాలకు చెందిన సుమారు 2200 మంది రైతులు తమ పొగాకు ఉత్పత్తులను విక్రయించుకునేందుకు వస్తుంటారన్నారు. ఈ ఏడాది పొగాకు మార్కెట్ ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. రైతులకు సాగు వ్యయం, కూలి ఖర్చులు పెరగడంతో వారు అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి పొగాకు పంటను సాగు చేశారని పేర్కొన్నారు.పొగాకు వేలం సీజన్ మూడు నెలలు ఉన్న తరుణంలో కూటమి ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకుని 2200 మంది రైతులను ఆదుకోవాలని, పొగాకుతో పాటు వరికి కూడా గిట్టుబాటు ధర లభించక వాటిని పండించిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతారన్నారు. కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణం వైపు చూపిస్తున్న శ్రద్ధ రైతులపై కూడా చూపి 10 రోజుల్లో ఆశాజనకంగా పొగాకు రైతులకు ధరలు వచ్చే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.




కూల్ డ్రింక్స్ మానండి సహజ పానీయాలు తాగండి

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద జె.వి.వి అధ్యక్షులు తోట. వెంకటే శ్వర్లు అధ్యక్షతన జెవివి కార్యవర్గ సభ్యులు ఆళ్ల. కోటేశ్వరరావు సౌజన్యంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శీతల పానీయాలు (కూల్‌డ్రింక్స్) అలవాటుగా సేవిస్తున్నట్లయితే స్థూలకాయం, కిడ్నీ లివర్ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు, ఎముకలు పెళుసుబారి పోవుట, కేన్సర్, పురుషత్వ లోపాలు, మధుమేహం మొదలగు వ్యాధులు సంభవిస్తాయన్నారు. ఆర్థికంగా నష్టపోతారని తెలియజేశారు. అదేవిధంగా శీతల పానీ యాలకు బదులుగా పండ్లరసాలు, నిమ్మరసం, చెరుకురసం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పానకం, గంజి, రాగిఅంబలి మొదలైన సహజ పానీయాలు తాగినందువలన వాటిలోని ప్రోటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, పొటాషియం, పీచుపదార్థం మొదలైన పోషక విలువలు శరీరానికి ఎంతో ఆరోగ్యనిస్తాయన్నారు. కార్యక్రమంలో జె.వి.వి. కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారిటి.సుబ్బరామ శర్మ, జె.వి.వి.సీనియర్ నాయకులు ఆకుల. రమణయ్య, జిల్లా జెవివి ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి. కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.


సహజపానీయాలు అందజేస్తున్న దృశ్యం

వ్యవసాయ యాంత్రీకరణతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-దగదర్తి: కూలీలు కొరతతో సాగు భారమైన నేటి కాలంలో వ్యవసాయం లో ఆధునిక యంత్రాల వినియోగంతో సాగు ఖర్చు తగ్గించుకుంటూ అధిక దిగుబడులు పొందేందుకు ప్రభుత్వం అవలంభిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని తద్వారా రైతులు అనతికాలంలో వృద్ధి చెందేలా ప్రణాళిక రూపొందించు కోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సత్యవాణి పేర్కొన్నారు.మండల కేంద్రమైన దగదర్తి లోని వ్యవసాయ శాఖ అధికారి వారి కార్యాలయం లో సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో టీ డీ పి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి తో కలసి పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి వ్యయం పెరగడం తో నష్టాలుపాలు అవుతున్నట్లు ప్రభుత్వం ఈవిధమైన సబ్సిడీ యంత్ర పరికరాలను అందిస్తుందన్నారు.దగదర్తి మండలం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి దగదర్తి మండలం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గున్నం రెడ్డి, హరి కిషోర్ రెడ్డి, వింజం కొండప నాయుడు, కావలి ఎ డి ఎ సిహెచ్.నాగరాజు, మండల వ్యవసాయ అధికారి షేక్.అబ్దుల్ రహీం, దగదర్తి మండల రైతు సేవా కేంద్రం సిబ్బంది, మండల తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సత్యవాణి

గిరిజన బాలికల గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-కావలి:కావలి లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల (బాలికలు) పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మే 1 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మొత్తం 111 ఖాళీలు ఉన్నాయన్నారు. అందులో మూడవ తరగతికి 40 సీట్లు ఉండగా, ఎస్సీ-5, ఎస్టీ -32, బిసి- 2, ఓసి- 1 లెక్కన కేటాయిం చడం జరిగిందన్నారు. మిగిలిన 71 సీట్లలో 4 తరగతికి -27, ఐదవ తరగతికి -21, 6వ తరగతికి -4, 7వ తరగతికి -6, 8వ తరగతికి -12, 9వ తరగతికి -2 సీట్లు లెక్కన ఎస్టీక్యాటగిరిలో ఖాళీలు ఉన్నాయన్నారు. గురుకులపాఠశాలలోచేరాలనుకున్న వారి ఆదాయం సంవత్సరానికి లక్షరూపాయలకు మించరాదన్నారు. 4వ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లలో అర్హత కలిగిన ఎస్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఖాళీల సంఖ్య కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ తీస్తామని చెప్పారు.మరిన్ని వివరాలకు కావలి ముసునూరులోని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో సంప్రదించాలని తెలిపారు.

మాజీ ఎంఎల్ఎ మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఇటివల కుటుంబ సభ్యులను కోల్పోయిన వైసిపి నాయకుల కుటుంబసభ్యులను శనివారం ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి శనివారం పరామర్శించారు. పట్టణంలో సోమవరపు భాస్కర్ రెడ్డి చిన్నాన్న సోమవరపు సుబ్బారెడ్డి ఇటివల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మండలంలోని పాతజంగాలపల్లి గ్రామంలో వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులరెడ్డి సోదరుడు విజయభాస్కర్ రెడ్డి ఇటివల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఆయన వెంట వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి,కొండా వెంకటేశ్వర్లు, చెన్ను వెంకటేశ్వరరెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, కాశీరెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, హరికిషోర్ రెడ్డి, వెంగళరెడ్డి, అశోక్, పద్మారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

రాజకీయ హత్యలను ప్రోత్సహించడం తగదు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:ప్రశాంతంగా ఉన్న కోవూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజకీయ హత్యలు జరుగుతున్నాయని వీటిని ప్రోత్సహించడం తగదని కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి హితవు పలికారు. మండలంలోని పోలి నాయుడు చెరువుకు చెందిన పెద్ద రఫీ ఇటీవల దారుణ హత్యకు గురైన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

మార్కెట్ అందరికీ ఉపయోగపడేలా చూస్తాం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:పట్టణం 12 వ వార్డులో శిథిలమైన పాత మార్కెట్ ను తొలగించి తేజు డెవలపర్స్ వారి సహకారంతో 68 షాపులను నిర్మిస్తుండగా శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుచ్చి పట్టణ ప్రజలకు ,పరిసర ప్రాంతాల ప్రజలకు కూరగాయలు, పలు రకాల వస్తువులు ఒకే చోట దొరికేలా 68 నూతన షాపులను నిర్మిస్తున్నామన్నారు. తేజు డెవలపర్స్ నిర్మాణ పనులను శరవేగంగా చేస్తున్నందుకు వారిని అభినందించారు కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, కమిషనర్ బాలకృష్ణ, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, సూరా శ్రీనివాసులు రెడ్డి, బత్తల హరికృష్ణ, తాళ్ల స్వామి, మోర్ల మురళి, 16వ వార్డు కౌన్సిలర్ చీర్ల ప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం ఉపయోగకరం

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఏ. విజయకుమార్, రిటైర్డ్ తహశీల్దార్ బి. సురేంద్రలు పాల్గొని విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ వేసవిలో విద్యార్థులు ఎండలో అటూ ఇటు తిరగకుండా గ్రంథాలయానికి వచ్చి గ్రంథ పఠన చేసి తమ మేధస్సును మరింత పదును' పెట్టుకోవాలన్నారు. గ్రంథాలయంలో అనేకమంది మహనీయులు గ్రంథాలు, చరిత్రకారుల పుస్తకాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత పార్వతీశం, ఎస్. సుబ్రహ్మణ్యం, భాస్కర్‌రావు, అశోక్, పలు విషయాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

ఊబిలో కూరుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోవూరు: బర్రెలు కాచుకుంటూ జీవనం సాగించే ఓ కుటుంబంలో శనివారం విషాద సంఘటన చోటు చేసుకుంది. ప్రతి రోజూ బర్రెలు తోలుకునే ఓ వ్యక్తి మధ్యాహ్నంకు శవమై రావడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం చోటు చేసుకుంది. కోవూరు మండలం, ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామానికి చెందిన బద్దిపూడి చలపతి(35) యథావిధిగా శనివారం బర్రెలు తోలుకుని పెన్నానది పరివాహక ప్రాంతానికి వెళ్లాడు. ఈ నేపథ్యంలో ముఖం కడుక్కునేందుకు పెన్నానదిలో దిగగా కాలుజారి ఊబిలో పడిపోయాడు. ఈ మేరకు ఈతగాళ్లు వచ్చి చలపతి మృతదేహాన్ని పైకి తీసుకొచ్చారు. కుటుంబానికి ఆసరాగా ఉన్న కొడుకు ఆకస్మిక మరణాన్ని ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని హెడ్ కానిస్టేబుల్ రషీద్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పలుచోట్ల వాహన తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు బజార్ సెంటర్, ఇబ్రహీంపేట చిన్న బజార్ సెంటర్, రైల్వే గేట్ పక్కన అరవపాలెం సెంటర్‌లో పత్రాలు సరిగ్గా లేని పలు వాహనాలను బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ తనిఖీ చేశారు. పత్రాలు లేని వాహనాలకు చలానాను రాశారు. బోగోలు బజార్ సెంటర్‌లో వాహనం నడుపుతున్న బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారుడు కి లైసెన్సు ,హెల్మెట్, ఇన్సూరెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు నడపడం నేరమన్నారు.పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేరాలను అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

వీక్షణం

కదంతొక్కిన కార్మికులు..

ప్రజాశక్తి-నెల్లూరు
నగరంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా కార్మికులు, కర్షకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర వీధుల్లో నిర్వహించారు. భారీ ప్రదర్శ నలో ఎర్రజెండా చేతపట్టుకొని 'పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్ల తప్ప'... అలనాడు 8 గంటల పనివిధానం అమలు చేయాలని తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రభుత్వంతో పోరాటం చేసి సాధించుకున్న 'కార్మిక చట్టాలను కాపాడుకోని తీరుతాం' అంటూ కార్మికులు నినాదాలు చేశారు. నగర ప్రధాన రహదారులన్నీ ఎర్రజెండాలతో నిండిపోయి ఎర్ర సముద్రాన్ని తలపించే విధంగా దర్శనమిచ్చాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆత్మకూరు పర్యటన విజయవంతం కావడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నాయి. సిఎం జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు గడిచిన వారం రోజులుగా సమీక్షలు, సభావేదిక,బంధోబస్తు ఏర్పాట్లు తదితర అంశాలపరిశీలనల్లో బిజిబిజిగా గడిపారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యరాజ్‌యాదవ్ జిల్లా పర్యటనలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం లో 5 పడకల డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. అల్లీపురం ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తనిఖీ చేశారు. జమ్ము కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన కావలి ప్రాంతానికి చెందిన సోమిశెట్టి మధుసూధన్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం నుంచి మంత్రులు, ఉప ముఖ్యమంత్రి, సినీనటులు, వామపక్ష నాయకులు పరామర్శించి తాము అండగా నిలుస్తామని ప్రకటించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల ప్రాణ రక్షణకు అవసరమైన చర్యలు కేంద్ర రక్షణ శాఖ తీసుకొనే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ను నియంత్రించేందుకు పోలీసులు కృషి చేయాలని ఎంతటి వారైనా వదలిపెట్టకుండా పట్టుకోని కఠినంగా శిక్షించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి రూరల్ డిఎస్‌పిని కలిసి విజ్ఞప్తి చేశారు.


సన్మానిస్తున్న దృశ్యం

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని పల్లిపాలెం గ్రామంలో వైభవంగా శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం మావులూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పల్లిపాలెం సీతారాముల దేవస్థాన ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సిగినం సుబ్రహ్మణ్యం, అంగ పకీరయ్య, తంబు వెంకటేశ్వర్లు, రామానుఉదయాద్రి, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 14పొట్టేళ్లుమృతి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం వేకువజామున గ్రామంలోని పొట్టేళ్ళ మందపై కుక్కలు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన 14 . పొట్టేళ్ల మతిచెందాయి. ఈ గ్రామానికి చెందిన పామర్తి శ్రీనివాసులు తన ఇంటి ముందు పొట్టేళ్లను కట్టి వేసి ఉండగా తెల్లవారు జామున కుక్కలు దాడి చేసి ఈ పని చేశాయని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వీటి మృతి కారణంగా తనకు రూ.70 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఉలవపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా శనివారం విద్యార్థులతో నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, జనరల్ నాలెడ్జ్ మొదలగు పుస్తకాలు చదివించి, గ్రంథాలయ ప్రాము ఖ్యత గురించి పిల్లల్లో అవగాహన కల్పించారు.గ్రంథ పాలకులు డి.కోటేశ్వరరావు తెలిపారు. ఈరోజు 32 మంది విద్యార్థులు హాజరుకాగా 20 మంది విద్యార్థులు ధరావత్తు చెల్లించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లు అందించామని తెలిపారు.



మానవత్వం చాటుకున్న సిఐ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు మరో మారు మానవత్వం చాటుకున్నారు. వివరాల మేరకు.. ఆత్మకూరు మండలం, కరటంపాడు గ్రామానికి చెందిన పేరం పెంచలయ్య (వికలాంగుడు) తన స్వగ్రామం నుంచి ఆత్మకూరుకు ట్రై సైకిల్‌పై బయలుదేరాడు. ఆత్మకూరు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ సమీపంలో అదుపుతప్పి మైదానంలోకి దూసుకు వెళ్లింది. ఆ ప్రాంతంలో ప్రజలు ఎవరూ లేరు అటుగా వాకింగ్ వస్తున్న ఆత్మకూరు సిఐ గంగాధర్ అతనిని గమనించి అతనిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పెంచలయ్యకు ప్రథమ చికిత్స చేశారు. సిఐ గంగాధర్ రావును స్థానికులు అభినందించారు.

నెరవేరిన దళితుల కల

ప్రజాశక్తి-విడవలూరు: గత 30 ఏళ్లగా దళితుల కోరిక నెరవేరిందని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దళితుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారు. విడవలూరు పంచాయతీలో సుమారు 30 ఏళ్లగా పూడిక కి నోచుకోని సాయి కాలువను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా శనివారం పూడిక పనులు చేపట్టారు. 30 ఏళ్లగా ఈ కాలువ మరమ్మతురులకు నోచుకోకపోవడంతో దళిత వర్గానికి చెందిన చిన్న కారు సన్నకారు రైతులు సాగునీటికి నాన ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక ఈస్టర్ ఛానల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్య వోలు సత్యం రెడ్డి నాయకులు పొన్నలూరు పురందరరెడ్డి రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సహకారంతో స్థానిక ఎమ్మెల్యేను కలిసి కాలువ పనులు చేపట్టాలని, లేనిపక్షంలో పంటలు వేసుకోలేమని విన్నవించుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మండల పరిశీలకులు అడపాల శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో సాయి కాలువ పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో మహిళలు ఎమ్మెల్యే కి నీరాజనాలు పట్టారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే ని కొనియాడారు.

బస్సు షెల్టర్ లేక అవస్థలు..

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని అలగనపాడు గ్రామంలో ఎర్రటి ఎండలో బస్సు షెల్టర్ నిండా సిమెంట్ బస్తాలు వేసి ఆక్రమించడంతో ప్రయాణికులకు షెల్టర్ లేక ఇబ్బందిగా మారింది. మహానేత పుచ్చలపల్లి సుందరయ్య బస్సు షెల్టర్ ను సిమెంట్ బస్తాలు నింపడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చిన్నపిల్లలు వృద్ధులు ప్రయాణికులు ఉండేందుకు నిలువు నీడ లేకుండా చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య బస్సు షెల్టర్ లో సిమెంట్ బస్తాలు తీసివేసి ప్రయాణికులకు తాగునీరు వంటి వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా గొయ్యి..

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని ఊటుకూరు పెద్దపాలెం పోవు మార్గంలో కంచరపాలెం జంక్షన్ వద్ద రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడి వాహనదారులకు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యలో గొయ్యి ఉండడంతో ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు రోడ్డు మధ్యలో సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు మంత్రి ఆనం రాక

ప్రజాశక్తి-ఎఎస్‌పేట :మండలంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం మండలంలోని హసనాపురం గ్రామానికి వస్తున్నారనిటిడిపి మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్ నాయుడు, హెచ్.పి .సి.ఎల్. పెట్రోల్ బంక్ యజమాని నూకల రాజు వెంగల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హసనాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభిస్తారని తెలిపారు.

న్యాయం కోసం కోర్టుకు వెళ్లేందుకు సిద్ధం

ప్రజాశక్తి-బిట్రగుంట:
బోగోలు పంచాయతీ కార్యదర్శి పై పలుమార్లు జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేసిన ఇంతవరకు చర్యలు తీసుకోవడం బాధాకరమని, న్యాయం కోసం కోర్టుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని బోగోలు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల ఉన్నత అధికారి ప్రమేయంతో బోగోలు మేజర్ పంచాయతీలో ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా కాజేశారని, సాక్ష్యాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఇంతవరకు స్పందన లేకపోవడం గమనార్హం అని తెలిపారు. బోగోలు మండల అధికారి మండల సచివాలయం లో పనిచేస్తున్న సిబ్బందికి ఇష్టం సారంగా లాంగ్ లీవులు ఇవ్వడంతో గ్రామాల్లో పనులు సరిగ్గా జరగడంలేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బోగోలు పంచాయతీ కార్యదర్శి పై అవినీతి ఆరోపణ ఎదుర్కొంటున్న వారికి లాంగ్ లీవ్ ఇవ్వడంపై మండలాధికారికి కార్యదర్శి కి ఉన్న లావాదేవీలు ప్రజలకు అర్థమవుతున్నాయని తెలిపారు. మండల ప్రజలు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



ఆదరణకేంద్రంలో జన్మదిన వేడుకలు.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రంలో కడనూతల వాస్తవ్యులు పైడి దివ్యచైతన్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ పైడి చైతన్య ఆదరణకేంద్రానికి ఎన్నో సంవత్సరాల నుండి సేవలు అందజేస్తు న్నారని, ఈ రోజు తన సతీమణి దివ్యచైతన్య జన్మదినం అనాథలమధ్య జరుపుకోవడం ఆదర్శనీయ మన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పైడి శ్రీ హర్ష, శ్రీ చైతన్య, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర "బీట్ ది హీట్" కార్యక్రమం లో భాగంగా శనివారం ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణా రెడ్డి కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ల ఆదేశాల మేరకు పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులకు, ఆర్టీసీ బస్టాండ్‌లోని హమాలీలకు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియపరచి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది సదరు కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.